# సామ్రాజ్యలక్ష్మీగా అమ్మ వారు

ఆరవ రోజుకు చేరిన కళ్యాణ బ్రహ్మోత్సవాలు



8 లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 16 । మే । 2024 । పేజీలు : 8

అటవీ గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

అందరి సహకారంతోనే మేడారం జాతర, ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేశాం

సూర్య ప్రతినిధితో ములుగు జిల్లా ఎస్పీ అంబరీష్

# ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రశాంతతే మా లక్ష్యం...







ములుగు, సూర్యప్రతినిధి మే 15 (మేజర్ న్యూస్: ములుగు జిల్లా ప్రజల ప్రశాంతతే లక్ష్యంగా జిల్లా పోలీస్ అధికార యంత్రం పనిచేస్తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ అంబరీష్ అన్నారు. సమస్యాత్మకమైన ఏజెన్సీ ప్రాంతంలో పార్లమెంట్ ఎన్నికలు పోలీస్ అధికారులకు, జిల్లా అధికార యంత్రాంగానికి కత్తి మీద సామే. ఈ నేపథ్యంలో పోలింగ్ శాతం పెంచడమే కాకుండా ఓటర్లకు ప్రశాంతమైన వాతావరణం కల్పించి తనదైన శైలిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ డాక్టర్ అంబరీష్ తో బుధవారం సూర్యప్రతినిధి ప్రత్యేకంగా చర్చించారు. ఈ నేపథ్యంలో సూర్య అడిగిన ప్రశ్నలకు ఎస్పీ డాక్టర్ అంబరీష్ సానుకూలంగా స్పందిస్తూ సమాధానాలు తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరలో విధులు నిర్వర్తించడం మిగతా 2లో..

# స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్



8 లో



ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కట్టుదిట్టమైన

## భద్రత ఏర్పాట్లు చేయాలి

ఎన్నికల అదనపు అధికారులు లోకేష్ కుమార్ ,సర్ఫరాజ్ అహ్మద్

2 లో

## జిల్లాలో పెరిగిన పోలింగ్ శాతం

74.96 సగటు పోలింగ్ శాతం నమోదు

2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే 6.6 పోలింగ్ శాతం అధికం



2 లో

# ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రశాంతతే మా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

తన అదృష్టంగా భావిస్తున్నానని, తల్లులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని తల్లుల ఆశీర్వాదం తన ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంపొందించిందని ఈ సందర్భంగా ఎస్పీ అంబరీష్ సూర్యప్రతినిధికి వివరించారు. ఈ సందర్భంగా సూర్యప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఎస్పీ సమాధానాలు.

**సూర్య ప్రతినిధి:-** సమస్యాత్మక ప్రాంతమైన ములుగు జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**ఎస్పీ:-** మావోయిస్టు సమస్యాత్మక ప్రాంతమైన ములుగులో ఎన్నికలు నిర్వహించడం అనేది కొంత కఠినంగానే ఉంటుంది. ఇందుకుగాను మేము చాలా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకొని సమస్యాత్మకంగా ఉన్నప్రాంతాలను గుర్తించి, అక్కడ పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి గ్రేహౌండ్స్, సిఆర్పిఎఫ్, స్పెషల్ పార్టీ బలగాలచే పటిష్ట భద్రత వ్యవస్థను ఏర్పాటుచేయడం జరిగింది. వీరితో పాటు అటవీశాఖ సిబ్బంది, శిక్షణ కానిస్టేబుల్ లను కలిపి సుమారు 1500 మంది సిబ్బందిని ఉపయోగించడం జరిగింది. ప్రజలలో ఎన్నికల పట్ల నమ్మకం కలిగేలా ప్రతి గ్రామంలో పోలీస్ సిఆర్పిఎఫ్ సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించాం. ఆదివాసీ గ్రామాలు, గూడాలలోకి వెళ్లి ప్రజలలో ఆత్మవిశ్వాసం కల్పించాం. సరైన ప్రణాళికను రూపొందించి కచ్చితంగా అమలు పరచగలిగాము. రౌడీ షీటర్లను అసాంఘిక శక్తులు ముందస్తుగానే బైండ్ ఓవర్ చేయడం జరిగింది. పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాం. సమస్యలను ముందస్తుగానే అంచనా వేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నాం. ఎన్నికలునిష్పక్షపాతంగా శాంతియుతంగా ముగిసినందుకు సంతోషపడుతున్నాను. అధికారులందరూ సహకారంతోనే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.





**ప్రశ్న :-** గతంతో పోల్చితే ములుగు జిల్లాలో క్రైమ్ రేట్ తగ్గినట్టు మీరు భావిస్తున్నారా! తగ్గితే ఇందుకు గల కారణాలు ఏమిటి?

**ఎస్పీ :-** గతంతో పోల్చి చూస్తే ఇప్పుడు క్రైమ్ రేటు తగ్గిన మాట వాస్తవమే. ఎందుకంటే మేము నేర పరిశోధనకంటే, నివారణకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నాము. అదే రకంగా మా సిబ్బందిని కూడా అదే విధంగాతర్ఫీదు చేస్తున్నాము. నేరాలను అదుపు చేయగలిగితే పరిశోధన అవసరం లేదు కదా. ఈ క్రమంలోనే నేరాల కట్టడే లక్ష్యంగా పనిచేస్తున్నాము.

**సూర్య ప్రతినిధి :-** కాపు సారాయి, డ్రగ్స్ కల్చర్, ఐపీఎల్ బెట్టింగ్ నివారణలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

**ఎస్పీ :-** డ్రగ్స్, బెట్టింగ్ విషయంలో కూడా చాలా కఠినంగా ఉంటున్నాము. గంజాయి, కాపు సారాయి అమ్మే విషయంలో, గంజాయి త్రాగే వారి విషయంలో కూడా కఠినంగా ఉంటూ, కేసులు నమోదు చేస్తున్నాము. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటుచేసి విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా, యువతకు నిరంతరంగా సదస్సులు నిర్వహిస్తూ వారికి అవగాహన కల్పిస్తున్నాము. గంజాయికి బానిస అయిన వారి విషయంలో, రిహాబిలిటేషన్ సెంటర్ కు తరలించి, వారిలో మార్పు వచ్చే విధంగా కౌన్సిలింగ్ కల్పిస్తున్నాము.

**సూర్య ప్రతినిధి :-** మేడారం జాతర, పార్లమెంట్ ఎన్నికలు వరుస ఒత్తిడిలో సైతం ఎన్నికలను విజయవంతంగా నిర్వహించగలిగారు. దీనికి మీ ప్రణాళిక, కుటుంబ ప్రోత్సాహం ఎలా ఉంది?

**ఎస్పీ :-** కుటుంబ సభ్యులు చాలా ప్రోత్సహించారు. మేడారంలో తల్లులను గౌరవంగా తీసుకురావడం అదృష్టంగా బావిస్తున్న.

**సూర్య ప్రతినిధి:-** సరిహద్దు వరుస ఎన్కౌంటర్లో నేపథ్యంలో మావోలు కట్టడికి తీసుకుంటున్న చర్యలు?

**ఎస్పీ :-** సరిహద్దులో మావోయిస్టుల విషయంలో మేము కఠినంగానే ఉంటున్నాము. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వారిపై నిరంతర నిఘా, సమాచార సేకరణ, వారి సానుభూతిపరుల మీద పర్యవేక్షణ చేస్తున్నాము. లొంగిపోయిన వారివిషయంలో ప్రభుత్వం నుంచి వచ్చే సహకారం విషయంలో ముందుండి వారికి సహాయం చేస్తున్నాము. యువత మావోయిస్టు వైపు ఆకర్షణ కాకుండా గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి వారి మంచి భవిష్యత్తుకు దారి చూపెడుతున్నాము. నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలవాలని స్వచ్ఛందంగా లొంగిపోవాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు.

(జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్)...

## జిల్లాలో పెరిగిన పోలింగ్ శాతం

జనగామ అర్బన్, మే 15, మేజర్ న్యూస్: జిల్లాలో గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం అధికంగా పెరిగిందని, జిల్లాలో 74.96 సగటు పోలింగ్ శాతం నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. 2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి 6.6 శాతం అత్యధికంగా పోలింగ్ నమోదు కావడం విశేషమని, 2019లో జిల్లా సగటు పోలింగ్ శాతం 68.26 కాగా, ఈసారి 74.96 శాతం మంది ఓటును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా చూస్తే జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ లో 74.68 శాతం, ఘనపూర్ (స్టేషన్) లో 78.77 శాతం, పాలకుర్తిలో 71.43 శాతంగా పోలింగ్ నమోదైందని తెలిపారు. 2019లో జనగామలో 68.26, ఘనపూర్ (స్టేషన్) లో 70.42, పాలకుర్తిలో 66.11 శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచడం కోసం విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి చోటా ప్రజలకు ఓటు ప్రాముఖ్యతను వివరించి, వారు ఓటు హక్కును వినియోగించుకునేలా ఎంతగానో కృషి చేయడం జరిగిందని అన్నారు. ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చేందుకు గాను గ్రామగ్రామాన కళాకారులచే ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే రద్దీ ప్రాంతాల్లో విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ లు, మానవహారాలు, ర్యాలీలు నిర్వహించి, ఓటు గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ గురించి దివ్యాంగులకు సైన్ లాంగ్వేజ్ లో అవగాహన కల్పించామని, 85+ వయోవృద్ధులకు, ట్రాన్స్ జెండర్ లకు ఓటు హక్కు మన ఆయుధమనే నినాదాన్ని చేరవేశామన్నారు. అన్ని విధాలుగా ఓటు హక్కు బాధ్యతను సక్రమంగా, తప్పనిసరిగా ఉపయోగించాలనే భావన ప్రజల్లో కలిగించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో అత్యధిక ఓటరు నమోదుకు ఎంతో కృషి చేశామన్నారు. ఓటింగ్ శాతం పెంచడంలో సహకరించిన ప్రజలకు, యువతకు, అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి




భూపాలపల్లి రూరల్ మే 15,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ -ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్ అదరపు సీఈఓ సరఫరాజ్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అదనపు అధికారులు ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై రాష్ట్ర రాజధాని హైదరాబాద్ బిఆర్కే భవన్ నుంచి బుధవారం మూడు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంబో బ్యాలెట్ బాక్స్ లు అదనపు బాలెట్ బాక్స్ లు సిద్ధం చేయాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 12,535 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బంది నియామక ప్రక్రియ రేపటి వరకు పూర్తి చేసి మాస్టర్ ట్రైనర్లు చే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సి ఈ ఓ విజయలక్ష్మి, సిపిఓ శామ్యూల్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు కేంద్ర అధికారుల రాక



### అధికారుల పర్యటనకు ఎలాంటి లోటు రాకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 15 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 20 నుండి 24వ తేదీ వరకు 27 మంది కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ అధికారుల పర్యటన జిల్లాలోని రేగొండ ,మహాదేవపూర్, భూపాలపల్లి, కాటారం ,ఘన్పూర్ మండలాల్లో ఉన్నందున అధికారుల పర్యటనలో ఎలాంటి లోటు పాటు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐడిఓసి మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ శాఖల అధికారులతో బుధవారం కేంద్ర అధికారుల పర్యటనపై జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా సమావేశం నిర్వహించారు. 27 మందితో కూడిన కేంద్ర అధికారుల బృందం 5 రోజులు జిల్లాలోని భూపాలపల్లి మండలం గోర్లవీడు ,కాటారం మండలం గంగారం గ్రామం , మహాదేవపూర్ మండలం కాళేశ్వరం, రేగొండ మండలం కోడవటంచ గ్రామం ,ఘన్పూర్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై అధికారుల బృందం అధ్యయనం చేయనున్నారని అన్నారు. ఈ పర్యటన పర్యవేక్షణకు డిపిఓ నారాయణరావును నోడల్ అధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో పరిశీలించే అంశాలపై ఎంపీడీవోలు కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో నర్సరీలు ,వైకుంఠ రథములు, డంపింగ్ యార్డులు ,తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉన్నందున అధికారులు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. కేంద్ర అధికారుల పర్యటనలో వారికి ఎలాంటి లోటుపాటు లేకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని విధాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమార్ స్వామి , డిపిఓ నారాయణరావు ,డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ,జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా అంగన్ వాడి టీచర్ మృతి



తాడ్వాయి 15 మెజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాటాపూర్ లో అంగన్వాడి టిచర్ గా విధులు నిర్వహిస్తున్న రడం సుజాత (50) మంగళవారం సాయంత్రం అనుమానస్పదంగా దట్టమైన అడవిలో మృతి చెందిన సంఘటన బుధవారం తెల్సింది. తెలిసిన వివరాల ప్రకారం ఎటూర్ నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామానికి చెందిన రడం సుజాత గత 25ఎండ్ల నుంచి కాటాపూర్ లో అంగన్వాడి టీచర్ గా విధుల నిర్వహిస్తోంది. అప్పటి నుంచి నిత్యం చిన్నబోయినపల్లి నుంచి కాటాపూర్ వెళ్లి వస్తూ ఉండేది.ఈ క్రమంలో తాడ్వాయి,కాటాపుర్ మార్గమధ్యలోని నీళ్ల ఓర్రె సుమారు అర కిలోమీటర్ దూరం అడవిలో ఆమెను మెడకు చున్ని చుట్టి హత్య చేసి ఆమె వద్ద గల సెల్ ఫోను బంగారు గోపి తాడు తీసుకుని పరారయ్యారు.బుధవారం ఉదయం తునికాకు సేకరణకు వెళ్లిన కూలీలకు మృతదేహం కనిపించడంతో వెంటన తాడ్వాయి పోలీసులకు సమాచారం అందించారు. పసర సీఐ శంకర్, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు కుమారుడు చరణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.





## తిమ్మరాయిన్ పహాడ్‌లో గుంతల పూడ్చివేత

### రూ. 25వేలు అందించిన ఫాదర్ డాక్టర్ ఏటుకూరి మైకేల్

చెన్నారావుపేట మే 15 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయుని పహాడ్ గ్రామ క్రాస్ రోడ్డు నుండి చంద్రు తండా వరకు గుంతల మయంగా ఉన్న రోడ్డు పై మొరం పోసి పూడ్చివేశారు. బుధవారం తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన ఫాదర్ డాక్టర్ ఏటుకూరి మైకేల్ గుంతల మయమైన రోడ్డు బాగు కోసం రూ.25 వేలు అందించారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏటుకూరి జయరాజు ట్రాక్టర్ల ద్వారా గుంతల్లో మొరాన్ని పోయించి బాగు చేయించారు.దీంతో గ్రామస్తులు, వాహనదారులు, ప్రయాణికులు ఫాదర్ ఏటుకూరి మైకెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి థామస్, దేవదానం, బాలజోజి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు తనిఖీ

### జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి



ఖానాపూర్ మే 15, మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ మండల పరిధిలోని సొసైటీ వరి ధాన్యం కొనుగోలు సెంటర్ బుధరావుపేట మరియు ఐనపల్లి ఖానాపూర్ సెంటర్లను వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తనిఖీ చేసి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తూర్పాల పోసి వడ్లను నీట్ గా చేసి కాంట వేయగలరని తెలిపారు. ఏ మిల్లార్లకు కమిషన్ లు కాని, వడ్ల 1,2 కిలోలు తరుగు లాంటివి చేయకండి ఏ మిల్లరైన అలా చేస్తే మాకు తెలియజేయండి వారి పై చర్యలు తీసుకుంటామని అడిషనల్ జిల్లా కలెక్టర్ సంధ్యారాణి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శివప్రసాద్ వరంగల్ డిసిఓ సంజీవరెడ్డి , సివిల్ సప్లై డిఎం స్వప్న సివిల్ సప్లైస్ డిటి, సొసైటీ సింబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఔను ! వాళ్ళిద్దరూ ఒక్కటయ్యారా ?

### గీసుగొండలో ఆ ఇద్దరు నాయకులపై చర్చ

గీసుగొండ మే15 మేజర్ న్యూస్ (సూర్య): ఆ ఇద్దరి మధ్య కొన్ని దశాబ్దాలుగా రాజకీయ వైరం ఉండేది.అటువంటి వారిలో ఒకరు బీఆర్ఎస్ ను వీడి రేవూరి సమక్షంలో ఇటీవల కాంగ్రెస్ లో చేరారు. ఇది నచ్చని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అతని రాకను తీవ్రంగా వ్యతిరేకించారు. అతడు వస్తే పార్టీకి నష్టం తప్ప లాభం జరగదని ఎమ్మెల్యేకు వివరించారు.అయినప్పటికీ బి.ఆర్.ఎస్ నాయకుడిని కాంగ్రెస్ లో చేర్చుకున్నారు.బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన సీనియర్ నాయకుడి చేరికను కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక సీనియర్ నాయకుడు ఇటీవల వ్యతిరేకించారు.ఈ సమస్య పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఎమ్మెల్యే ఇరువురితో మాట్లాడి పరిష్కరించినట్లు తెలిసింది. పార్టీలో ఇద్దరికి సముచిత స్థానం కల్పిస్తామని, కష్టపడి పార్టీలో పనిచేయాలని తెలిపినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, గ్రూప్ తగాదాలు వద్దని సూచించినట్లు తెలిసింది.త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని,ఏ సమస్య ఉన్న తనదృష్టికి తేవాలని ఎమ్మెల్యే అన్నట్లు తెలిసింది. కాగా ఇటీవల ముగిసిన ఎంపీ ఎన్నికల్లో ఇద్దరు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.దీంతో మొన్నటి వరకు శత్రువులుగా ఉన్న సీనియర్ నాయకులు నేడు ఒక్కటయ్యారా అని మండలంలో ఆసక్తికర చర్చ సాగుతుంది.కాంగ్రెస్ లో చేరిన నాయకులు చేయి చేయి కలుపుకోని పోతారో లేక గ్రూప్ లు పెడుతారో వేచి చూడాలి.

## నేడు శివునిపల్లిలో ఉచిత కంటి పరీక్షల శిబిరం

స్టేషన్ ఘనపూర్, మే16,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణా ఆల్ పెన్షనేర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ స్టేషన్ ఘనపూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్, హనుమకొండ వారిచే నేటి గురువారం నిర్వహించే ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సావునియోగం చేసుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు ఎండి దస్తగిరిబుధవారం తెలియజేశారు. ఈ కార్యక్రమం దస్తగిరి ఇంటిలోనే ఉదయం తొమ్మిది గంటల నుండి రెండు గంటల వరకు నిర్వహించబడునని పేర్కొన్నారు.ఈ శిబిరంలో కంటిలో దుర్మంసం పెరిగినవారికి ఉచితముగా హన్మకొండలోని శరత్ కంటి ఆసుపత్రి యందు ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకునే వారినిస్టేషన్ ఘనపూర్ నుంచి ఆసుపత్రి వారు వారి వాహనములో తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయించి రెండు రోజులు వారి ఆసుపత్రిలో ఉంచుకొని తగిన మందులు ఇచ్చి తిరిగి వారి వాహనములోనే తీసుకువస్తారని తెలిపారు.కంటి పరీక్షలు చేయించుకొను వారు వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, రెండు రోజులకు కావలసిన బట్టలు తీసుకొని ఆసుపత్రికి వెళ్లాలన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. మండలంలోని గ్రామ పెద్దలు, ప్రజా నాయకులు, యువకులు అవసరార్థులను గుర్తించి వారికి అవగాహన కల్పించి శిబిరమునకు పంపించాలని నిర్వాహకులు కోరారు.

# డ్రైనేజీ నిర్మించండి మహాప్రభో



పొంచి ఉన్న ప్రమాదం

ప్రత్యేక అధికారి పాలనలో పడకేసిన పారిశుద్ధం

ఇండ్లల్లోకి నీరు చేరే అవకాశం

పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న

పట్టించుకునే నాధుడే లేడు

సముద్రంను తలపిస్తున్న మురికి నీరు

నూతన డ్రైనేజ్ నిర్మించకుంటే ఆందోళనకు దిగుతాం

కాలనీవాసుల హెచ్చరిక

'కలెక్టర్ గారు జర దేకో సాబ్'





భూపాలపల్లి రూరల్ మే 15 మేజర్ న్యూస్ సూర్య: సైడ్ డ్రైనేజీ నిర్మించి మమ్మల్నిఅదుకోండి మహాప్రభో అంటూ ,కలెక్టర్ గారు జర దేకో సాబ్, అంటూ కాలనీవాసులు వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం మసీదు వాడలో డ్రైనేజీని నిర్మించకపోవడంతో నీరు ఒకే చోట చేరుకొని సముద్రంను తలపిస్తుందని , వాడకు సంబంధించిన మూర్కినీరు వచ్చి ఒకే చోట చేరుకొని దుర్వాసన రావడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో బీడు భూమి ఉండడంతో డ్రైనేజీ నీరు వర్షపు నీరు ఒకే చోట ఆగకుండా వెళ్ళిపోయేదని ఇప్పుడు నూతనంగా ఇండ్లు అవడంతో సైడ్ డ్రైనేజీ లేక నీరు ఒకే చోట చేరి కంపు వాసన కొడుతూ పందులు స్వైర విహారం చేస్తూ విశ్వసర్పాలు తో బిక్కు బిక్కు మంటున్నామని కాలనీవాసులు వాపోయారు. గత కొన్ని రోజులుగా ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు పట్టించుకోకపోగా కనీసం తాత్కాలిక మరమ్మతులు కూడా చేయకపోవడం పట్ల కాలనీవాసులు అధికారులపై గుర్రు మీద ఉన్నారు. డ్రైనేజీ మురికి నీరు తో పాటు వర్షపు నీరు ఒకేచోట చేరుకోవడంతో ఆ ఏరియా మురికి నీరుతో నిండిపోయి ప్రమాదకరంగా మారి ఇళ్లలోకి చేరుకునే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మురికి వాసన దోమలతో చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారని తాత్కాలికంగా నీరు పారే ఈ విధంగా చర్యలు చేపట్టి శాశ్వతంగా నూతన డ్రైనేజీ నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. అధికారులతో పాటు నాయకులు ఈ సమస్యను పరిష్కరించగా పోవడంతో రానున్న పంచాయతీ ఎలక్షన్లో ఎవరైనా ఓట్ల కోసం వచ్చినట్లయితే వారికి తగిన బుద్ధి చెప్తామని నాయకులకు హెచ్చరించారు. నాయకులు కేవలం వాళ్ళ సొంత స్వలాభ కోసం ఎన్నికల సమయంలో చుట్టంలా వచ్చి తిరిగి మరో ఎన్నికల సమయంలో కనబడుతున్నారని ఈసారి వచ్చే గ్రామ స్థాయి ఎన్నికల్లో నాయకులు మా వాడకు వచ్చి ఓట్లు అడిగితే వాళ్లకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు నిద్రమత్తు వీడి పొంచి ఉన్న ప్రమాదానికి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి మాకు నూతన డ్రైనేజీ నిర్మించి రానున్న వర్షాకాలంలో రాబోయే ముప్పుతో కాపాడాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రాకు వేడుకున్నారు.



## 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

జనగామ అర్బన్ , మే 15, మేజర్ న్యూస్: ఈనెల 27వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరుగనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. జనగామ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు గ్రాడ్యుయేట్లు 23 419 మంది ఉన్నట్లు తెలిపారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్ఘన్పూర్ డివిజన్లు ఉండగా అందులో జనగామ డివిజన్లో 9341 పురుష ఓటర్లు 5544 మంది మహిళలు, ఇతరులు ఒక్కరు మొత్తంగా 14 886 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే స్టేషన్ ఘన్పూర్ డివిజన్లో 5574 పురుష ఓటర్లు, మహిళ ఓటర్లు 2959 కలిపి మొత్తంగా 8533 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పురుష ఓటర్లు 14915, మహిళా ఓటర్లు 8503 ఇతరులు ఒకటి నమోదవ్వగా మొత్తంగా 23,419 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు. 85 సంవత్సరంలో దాటిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా దివ్యాంగులు 506 పురుషులు ఉండగా 219 మహిళలు మొత్తంగా 725 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఓటు వివరాలు తెలుసుకునేందుకు ఈ క్రింది లింకును ఓపెన్ చేసి పోలింగ్ కేంద్ర వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

# తాడిచేర్ల డేంజర్ జోన్‌లో ఉన్న నివాస గృహాలకు తీసుకొనుటకు పరిష్కారం చూపండి

బాంబు పేలుళ్లకు కులిపోతున్న హృహాలు

ఏళ్ల తరబడి సమస్య పరిష్కరించని గత పాలకులు

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు

సమస్య పరిష్కరించాలని వినతి

భూపాలపల్లి ఎస్సి విభాగం చైర్మన్ దండు రమేష్

మల్హర్15, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు వచ్చిన మల్లు భట్టి విక్రమార్కకు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ఆయనను కలిసి తాడిచెర్ల డేంజర్ జోన్ లో ఉన్న నివాస గృహాలను తక్షణమే తీసుకొనుటకు చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ దళిత విభాగం చైర్మన్ దండు రమేష్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.మంగళవారం రోజున మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు స్వగ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రావడంతో తాడిచర్ల జెన్కో ఉపరితల బొగ్గుగని డేంజర్ జోన్ లో ఉన్న ఈ ప్రాంతంలోని నివాస గృహాలు కూలిపోయిన నివాస గృహాల ఫోటోలు, బాంబు దెబ్బలతో చిన్న భిన్నమైన కుటుంబాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.గత పాలకులు సమస్య పరిష్కరించడంలో విఫలమయ్యారని రెక్కాడితే డొక్కాడే దళితులు ఎక్కువగా నివసిస్తున్న ఈ ప్రాంతాన్ని క్షణమే సమస్య పరిష్కారానికి సహకరించాలని ఈ సందర్భంగా తాడిచెర్ల భూ నిర్వాసితుల తరుపున విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయనకు ఘనంగా సన్మానం చేశారు.



# అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి



## ఎత్తయిన ప్రదేశాల్లో ధాన్యం కల్లాలు ఏర్పాటు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్ మే 15 ,మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని , ధాన్యం తడవకుండా ధాన్యం కల్లాలు ఎత్తైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు . భూపాలపల్లి లోని దీక్షకుంట, నందిగామ ,పందిపంపుల, మహా ముత్తారం మండలంలోని మీనాజీపేట, రేగులగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఆన్యాహంగా కురుస్తున్న వర్షాలతో ధాన్యం రాశులు తడవకుండా టర్పలిన్ లు కప్పాలని రైతులకు అవగాహన కల్పించారు .ధాన్యం కేంద్రానికి అనువైన ఎగువ ప్రాంత భూమిని గుర్తించాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. ఆకాలంగా కురుస్తున్న వర్షాల కారణంగా వారి పొలాల్లోకి నీరు చేరుతుందని ధాన్యం తడవకుండా తగు సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

కొనుగోలు చేసిన ధాన్యం సకాలంలో రవాణా చేసేందుకు అవసరమైన సంఖ్యలో వాహనాలు సమకూర్చుకోవాలని పిఎంఎస్ ప్రకారం తక్షణమే రవాణా కు మిల్లర్లకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా దిగుమతి చేసేందుకు హమాలీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

పరకాల, మే 15, మేజర్ న్యూస్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్ల న్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టి తో గెలిపించాలని సోషల్ మీడియా రెండో వార్డు కో ఆర్డినేటర్ బొచ్చు జెమిని, ఉమ్మడి పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, పరకాల మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం శివకుమార్లు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల కోసం సమస్యల పై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వములో జరిగిన ఆరాచకాల ను ఎప్పుటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజల కు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి వరంగల, ఖమ్మం, నల్గొండ పట్టభ ద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నిక ను పురస్కరించుకొని ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయ కుడు , కార్యకర్తలు తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలని వారు పిలుపు నిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండారి పవన్, బొమ్మకంటి రాజు, బొచ్చు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి మృతి

## గ్రామాల్లో గుడుంబా, బెల్టుషాపులు తొలగించాలి

### అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ కనకం సంధ్య

గీసుగొండ మే15 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో చిలువేరు కమలాకర్ (35 సం)అనే వ్యక్తి మద్యానికి బానిసై మరణించగా వారి కుటుంబాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ కనకం సంధ్య పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గుడుంబా,40 బెల్ట్ షాపులను మూసేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. కమలాకర్ కు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని, ప్రభుత్వం వారికి అండగా ఉంటూ ,భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.మద్యానికి బానిసై చావుకు దగ్గరగా ఉన్న వ్యక్తులను కౌన్సిలింగ్ చేసి వారి జీవితాలను కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య హనుమకొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాస్ సావిత్రి,ఎంసీపీఐయు పార్టీ గీసుగొండ మండల కమిటీ సభ్యులు జిట్టి రాజు, జిట్టి రేణుక , గణిపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులపై దాడి సరైనది కాదు...

## పిఆర్‌టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులు- అచ్చ సుదర్శన్



పరకాల రూరల్ మే 15 మేజర్ న్యూస్: ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఏక రీతిన టిఏ, డిఏ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠి చార్జి చేయించడం సరైనది కాదని పిఆర్టియు నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒ లకు రోజుకు రూ 600, ఒపిఒ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం. 691 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో పిఒ, ఎపిఒలకు రూ 3150 లు చెల్లించగా, నారాయణఖేడ్ లో రూ 2400 మాత్రమే ఇచ్చారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు విరుద్ధంగా సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో తక్కువ పారితోషకం చెల్లించడం సరైనది కాదని అన్నారు.ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగుల పై ఎవరి ఆదేశాల మేరకు కానీ పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరచడం సరైనది కాదు అని అన్నారు . ఇక ముందు ఇలాంటి సంఘటనలు ఎప్పుడు ఎక్కడ జరగకుండా అదేవిధంగా ఎలక్షన్స్ అయిన రోజే ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇప్పించే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టాలని వారు కోరారు

# ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గణపురం మే 14 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని మోడల్ కళాశాల ప్రిన్సిపల్ సుమన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా దగ్గరలోని మీ సేవ కేంద్రంలో www. tsmodel schools.com ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రతి గ్రూపులో 40 సీట్లు , బాలికలకు పరిమిత సంఖ్యలో ఉచిత హాస్టల్ సదుపాయం ఉంటుందని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపాశారు. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయడం అమానుషం



స్టేషన్ ఘనపూర్, మే15,మేజర్ న్యూస్ (సూర్య): నారాయణాఖేడ్ లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావలసిన రెమ్యునరేషన్ అడిగిన వారిపై లాటి ఛార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అని పీఆర్టియు స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన మాట్లాడుతూఉదయం నుంచి సాయంత్రం వరకు విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావలసిన రెమ్యునరేషన్ ఉత్తర్వులకు అనుగుణంగా మిగతా జిల్లా వారు చెల్లించిన విధంగా చెల్లించాలని కోరడంలో తప్పేమీ లేదని అన్నారు.రెమ్యూనరేషన్ చెల్లించకుండా సంబంధిత అధికారి వారిపై లాటి ఛార్జ్ చేయించడం సరైనది పద్ధతి కాదన్నారు.ఉద్యోగులపై అధికారి తీరును హేయమైన చర్యగా అభివర్ణించారు.ఈ విషయంపై పై అధికారులు స్పందించి లాఠీ ఛార్జ్ చేయించిన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రమోద్ రెడ్డి డిమాండ్ చేశారు.



## ఘనంగా మంత్రి సతీమణి మంజుల జన్మదిన వేడుకలు

భీమదేవరపల్లి, మే 15, మేజర్ న్యూస్: మంత్రి పొన్నం సతీమణి మంజుల జన్మదిన వేడుకలు బుధవారం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండశ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు గల కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి పొనం ప్రభాకర్ మామ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన వేడుకులను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ నేతలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నిరుపేదల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కొలుగూరి రాజు, చంద్రశేఖర్ గుప్తా, చిదురాల స్వరూప, ఆదరి రవీందర్, కోయిన ప్రకాష్, వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా , సురేష్, మరళి, సమ్మయ్య, సంపత్, తఖిల్ పాషా, ఎడబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలి



### అడిషనల్ సీఈఓ లోకేష్ కుమార్

మహబూబాబాద్ ప్రతినిధి, మే15, మేజర్ న్యూస్ (సూర్య): మే 27 న నిర్వహించే నల్గొండ,వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకుని ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని అడిషనల్ సీఈఓ లోకేష్ కుమార్ అన్నారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుండి అడిషనల్ సీఈఓ లోకేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి హైదరాబాద్ నుండి వరంగల్,నల్గొండ, ఖమ్మం ఎం.ఎల్.సి ఎన్నికలపై పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వి.సి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం.ఎల్.సి ఎన్నికలకు తమ తమ జిల్లాలోని బ్యాలెట్ బాక్సులను తయారు చేసుకొని సిద్దముగా ఉంచుకోవాలని




అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని, రోజు వారీ నివేదికలు ఎప్పటికప్పుడు పంపాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎం.ఎల్.సి ఎన్నికలకు జిల్లాలో అవసరమైన బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్.అలివేలు, డి.పి.ఓ, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనులకు బిల్లుల జాడ ఎక్కడ..? అప్పుల ఊబిలో మాజీ సర్పంచులు

### పనులు చేసిన బిల్లు లు తక్షణమే చెల్లించాలి...

### నడి కూడ మాజీ సర్పంచ్ రవీందర్ రావు

పరకాల రూరల్ మే 15 మేజర్ న్యూస్: గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే గ్రామాల ప్రథమ పౌరులు గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని మంచి ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అభివృద్ధి చేస్తే గత ప్రభుత్వం పోయి కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు గడిచిన చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటివరకు రాలేదు అని మా బతుకులు అప్పుల ఊబిలో కూడుకుపోయాయని నడి కూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడి కూడ గ్రామంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరి మనబడి పథకం కింద అనేక రకాల అభివృద్ధి పనులు లక్షల రూపాయలు వీక్షించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఏ ఒక్క పనికి ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు చెల్లించలేదు అని అధికారులు రికార్డు చేసాము డబ్బులు వస్తాయని చెప్పడం తప్ప ఇచ్చింది ఏమీ లేదు అని అన్నారు. మా బతుకులు మరణమే శరణ్యం తప్ప మా బతుకులు మారేది






ఇంకెప్పుడు అని వారు అన్నారు. గత ప్రభుత్వం ఆదేశాలతో అధికారుల ఒత్తిడితో చేసిన కోట్ల రూపాయల గ్రామ అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల ఊబిలో కూడుకుపోవడం జరుగుచున్నదని మా బతుకులు తెల్లవారాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మేము చేసిన పనులకు తక్షణమే బిల్లులు చెల్లించాలి లేనియెడలో కుటుంబ సమేతంగా పురుగుల మందు తాగి గ్రామపంచాయతీ ఎదుట తాగి చావడమే తప్ప మాకు మరో దిక్కు లేదు అని నడి కూడా గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు ప్రభుత్వాన్ని రెండు చేతులతో వేడుకుంటున్నారు.

### ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్ సర్పరాజ్ అహ్మద్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 15, మేజర్ న్యూస్: ఈ నెల 27వ తేదీన జరుగనున్న వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్పరాజ్ అహ్మద్ లు తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణ ప్రక్రియపై వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్, సర్పరాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ జంబో బ్యాలెట్ బాక్స్ లు, అదనపు బాలెట్ బాక్స్






లు సిద్ధం చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లకు యూనిక్ నెంబర్లు వేయాలని అన్నారు. ప్రతి రోజు ఎన్నికల ప్రవర్తనా నియమావళి నివేదిక అందజేయాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 32 జంబో బాక్సులు, 234పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయని, మరికొన్ని బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , డిపిఓ లక్ష్మి రమాకాంత్, ఆర్డీవోలు డాక్టర్ కే నారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు

## అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



వరంగల్, మే 15, మేజర్ న్యూస్ : వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణ ప్రక్రియపై వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు సీఈఓ లోకేష్ కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జరుగనున్న వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు జంబో బ్యాలెట్ బాక్స్ లు, అదనపు బాలెట్ బాక్స్ లు సిద్ధం చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లకు యూనిక్ నెంబర్లు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలోని 59 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 65 జంబో బాక్సులు, 48 పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

### ధర్మారావుపేట ఆలయాలకు

## మైక్ సెట్‌ల బహూకరణ



గణపురం మే 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని హనుమాన్, ఎల్లమ్మ దేవాలయాలకు హైదరాబాద్ వాసి సిద్దూరి సంపత్ రావు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలోరెండు మైక్ సెట్లను బుధవారం అందజేశారు. మైక్ సెట్లను ఎల్లమ్మ గుడి బాద్యులు నారగని ఎల్లస్వామి గౌడ్ కు హనుమాన్ దేవాలయానికి సంబందించి ఆకుల దామోదర్ లకు ఈ సందర్భంగా అందజేశారు. సిద్దురి సంపత్ రావు కు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఆకుల దామోదర్ నారగని ఎల్ల స్వామి గౌడ్ ,బెనికి రాజేందర్, గడ్డం చందర్, ఆకుల మధు,రాజోజ్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఎంతో భవిష్యత్తు



### దామెర ఏఎస్ఐ ఇనుగాల రాజిరెడ్డి

### అంతర్ జిల్లా ఉత్తమ క్రికెటర్‌కి బ్యాట్స్ బహుకరణ

పరకాల, మే 15 , మేజర్ న్యూస్: క్రీడలతో ఎంతో భవిష్యత్తు ఉందని దామెర ఏఎస్ఐ ఇనుగాల రాజిరెడ్డి అన్నారు. బుధవారం పరకాల జూనియర్ కాలేజి మైదానంలో హనుమకొండ రెవెన్యూ డివిజన్, పరకాల రెవెన్యూ డివిజన్ ల మధ్య లీగ్ మ్యాచ్ నిర్వహించారు. లీగ్ మ్యాచ్ కు పరకాల సినియర్ క్రికెటర్ అలూరి ప్రభాకర్ టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించగా దామెర పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా పని చేస్తున్న ఇనుగాల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ చూపించిన క్రిడాకారు లు గంఢ్ర సాయి ఈశ్వర్ కి ఉత్తమ క్యాంప్ ప్లేయర్ గా, అల్లం రణధీర్ కు బెస్ట్ బ్యాట్స్ మెన్‌గా , బెస్ట్ బోలర్‌గా నవదీప్‌కు షీల్డ్స్ అందచేశారు. దామెర మండలానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు ప్రవీణ్ కు 5వేలు అందచేశారు. పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గత నెల నుండి మే 20 వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్రికెట్ క్యాంప్ నిర్వహించగా క్యాంప్‌లో పాల్గొన్న క్రీడాకారులకు అల్పాహారంగా టిఫెన్, అరటి పండ్లు, కోడిగుడ్డు దామెర ఏఎస్ఐ రాజిరెడ్డి అందచేసినట్లు



నిర్వహకులు తెలిపారు. కార్యక్రమంలో కోచ్ బొజ్జం అరుణ్, సమృద్, చింటూ, ఆదర్శ్, తులసి, అలేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ఓపి గది



మహబూబాబాద్ ప్రతినిధి, మే15,మేజర్ న్యూస్ (సూర్య): గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ యందు ప్రతి ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా ఓ పి గది ని గ్రౌండ్ ఫ్లోర్ లోని రూమ్ నంబర్ 15 నందు ఏర్పాటు చేయడం జరిగినదని జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఇట్టి సేవలను ట్రాన్స్ జెండర్లు ఉపయోగించుకోగలరని తెలిపారు.

# సా్రమాజ్యలక్ష్మిగా అమ్మవారు



### ఆరవ రోజుకు చేరిన కళ్యాణ బ్రహ్మోత్సవాలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 15, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి అమ్మ వారికి బుధవారం గందోత్సవం నిర్వహించి సాయంకాలం సాల భంజిక వాహనంపై అమ్మ వారిని సా్రమాజ్య లక్ష్మి గా అలంకరించి ఊరేగింపు జరిపారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కళ్యాణ బ్రహ్మో త్సవాలు బుధవారం నాటికి ఆరువ రోజు కు చేరుకున్నాయి. ఉదయం 4 గంటల కు అమ్మ వారికి నిత్యహనికం నిర్వహించి తదుపరి చతుస్థానార్చన జరిపిన అనంతరం అమ్మవారికి గందోత్సవం నిర్వహించి సాయంకాలం సాలభం జిక వాహనంపై అమ్మ వారిని సా్రమాజ్యలక్ష్మి గా అలంకరించి ఊరే గింపు జరిపారు. అమ్మ వారికి చందనోత్సవం నిర్వహించడం వల్ల భక్తులకు శ్వాస కోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఎలాంటి రుగ్మతలు ఉండవని, శాల భంజిక వాహనం మీద 32 మంది దేవ కన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుందని తెలిపారు. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మ వారిని దర్శస్తే సకల శక్తలు సమకూరుతాయనిపేర్కొన్నారు. విద్యా, ఐశ్వర్యం , పరాక్రమం, అధికారం అన్ని సమకూరుతాయని సా్రమాజ్యైశ్వర్యం కలుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు .దేవాలయానికి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లటి త్రాగనీరు, అమ్మ వారి దర్శనం తదితర ఏర్పాట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి పర్యవేక్షించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర వరంగల్ ఉమ్మడి జిల్లా కుమ్మరి సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహిరించారు.





# స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 15, మేజర్ న్యూస్: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములలో వరంగల్ పార్లమెంట్ నియోజకవ ర్గానికి సంబంధించి ఎన్నికలలో విని యోగించిన ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని భద్రపరచగా బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. హను మకొండ జిల్లా పరిధిలోని పరకాల,వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల కు సంబంధించిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించి అక్కడి రికార్డు లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూము ల వద్ద భద్రత ఏర్పాట్ల ను పరిశీలించారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు, ఎన్నకల సామాగ్రిని భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల షట్టర్ల తాళాలకు వేసిన సీళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంల, ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్ బుక్‌లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఉన్న సీసీ కెమెరా ల పర్యవేక్షణ కు సంబంధించిన వాచ్రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములు, భద్రత ఏర్పాట్లు , సీసీ కెమెరాల పర్య వేక్షణ , రికార్డుల నిర్వహణ వివరాలను ఆయా నియోజకవర్గాల ఏఆర్ఓలు డాక్టర్ కె. నారాయణ , వెంకటేష్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు విజయ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





